VISALAANDHRA Phone No. 75301 ఉదయం ★★★ Regd No. H/VJ/47

విశాలాంధ్ర

704514

విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
నెలకు	రు. 7-50	రు. 8-10
3 నెలలకు	22-50	24-30
6 నెలలకు	44-00	47-60
సంవత్సరమునకు	88-00	95-20

ఆదివారంతో సహా దినపత్రిక 25 పైసలు

సంపుటి 24 సంచిక 146 | విజయవాడ 1-9-74 ఆదివారం | 6 పేజీలు 25 పైసలు

బెంగాల్ ల్యాంప్స్
40 WATT BULB COOL DAYLIGHT
జి.ఎస్. పరశురామ్ & కో., హైదరాబాద్ 4 AP

ఇదీలోకం

అవినీతికీ, లంచగొండి తనానికీ, బంధుప్రీతికీ, తావులేని యీ వృత్తిని చేపట్టాలనుంది, కమరు ప్రోత్సహిస్తారు కదండీ.

రాజమండ్రిలో

రు. 8 వేల విలువగల సబ్బులు అమ్మకం

రాజమండ్రి, ఆగస్టు 30

దేశవ్యాపితంగా భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యాన జరుగుతున్న దొంగనిల్వల వెలికితీత కార్యక్రమంలో భాగంగా రాజమండ్రి పట్టణ కమ్యూనిస్టు సమితి ఆధ్వర్యాన పార్టీ సభ్యులు, కార్మికులు, విద్యార్థులు, యువజనులు వేడెక్కిన దొంగ నిల్వల వెలికితీత కార్యక్రమం ప్రారంభించి ఈ రోజు ఎనిమిది వేల రూపాయల విలువగల సబ్బులు అమ్మించారు.

శ్రీయుతులు వాడ్రేవు రాఘవరావు, అంబళ్ళ సూర్యారావు, మద్దుర్తి ఎడుకొండలు నాయకత్వాన జరిగిన పడుపుల వెలికితీత కార్యక్రమంలో కోటగుమ్మంవద్ద రంగినీజా పేటలో అత్యం నాగమల్లయ్యగారి అంగడికి వారికి చెందిన ఇంటిలో నిల్వ చేయబడిన 14 కేసులుగల 4031 బండ్రికి సబ్బులు, 1875 అమృతాంజనం సీసాలు, 720 గైస్ వాడకు సీసాలను వెలికితీశారు.

వాలంటీర్లు దగ్గరవుండి వందలసంఖ్యలో వచ్చిన జనాన్ని క్యూలో నిలబెట్టి 3744 బండ్రికి సబ్బులనుబట్టి 1.50 చొప్పున అమ్మించారు.

మిగతా పడుపును పోలీసువారు స్వాధీనం చేసుకున్నారు.

ఇదే సందర్భంగా వంకాయలవారి వీధిలో శ్రీ వెంకటేశ్వర లక్కీ ఎంటర్ ప్రైజెస్ వారు వాలంటీర్ల విజ్ఞప్తి మేరకు అత్యంతరం చెప్పకుండా 501 బార్ సబ్బులు 636 న్యూ, టై టాయిలెట్ సబ్బులు 672 సబ్బులు 1.50 చొప్పున అమ్మారు. వేరు అమ్మిన సబ్బుల విలువ 8000/-లు దాటా వుంటుంది. (వి. వి.)

ఎరువుల అక్రమ అమ్మకం

అళ్ళగడ్డ, ఆగస్టు 31

కర్నూలుజిల్లా అళ్ళగడ్డ తాలూకా గొడిగనూరు గ్రామకరణం, సర్పంచ్, వి. డి. ఓ. ముగ్గురుకలసి గ్రామం తరపున రైతులకు చెబుతున్నట్లు వర్షిట్లు తయారు చేసి 110 బస్తాల రసాయనిక ఎరువులు పొంది బ్లాక్ మార్కెటులో అమ్మి డబ్బు చేసుకున్నారు.

ఈ విషయం రైతులు జిలా కలెక్టరుకు రిపోర్టు చేసారు. ఇంతవరకు విచారణ జరుగలేదు. (వి. వి.)

దొంగనిల్వల కేసు మాఫీకి యత్నం

భీమవరం, ఆగస్టు 31

భీమవరం తాలూకా పెన్నాడ గ్రామంలో ఈనెల 6 వ తేదీన ఎరువుల వ్యాపారి వెలిగట్ల వెంకన్నవద్ద విమానభాగంలాడ 60 బస్తాల ఎరువులు పట్టుకొన్నట్లు పత్రికా ముఖాన అందరికీ తెలిసినదే. ఈ కేసులోని పడుకు వ్యాపారికాదని, పైతులందరి కలెక్టరుకు కొంతమంది పెద్దలు అర్జీలు పెట్టి వ్యాపారిని కాపాడాలనిప్రయత్నించుచూ కేసు మాఫీచేయుటకుప్రయత్నించుచున్నారు. కాన సమగ్ర విచారణ జరిపించి నేరస్తులను కఠినంగా శిక్షించాలని ప్రజలు కోరుచున్నారు.

జనసంఘ నాయకుని అరెస్టు

రాజమండ్రి, ఆగస్టు 31

ఆంధ్రప్రదేశ్ జనసంఘ మాజీ అధ్యక్షులు, ఆంధ్రా కేసరి శ్రీ వి. ఎల్. ఎన్. వెంకట్రామయ్య ఈనెల 17 వ తేదీన ముదినేపల్లి టౌన్ శ్రీమతి సత్యవతి వంతదార కార్డులను 15 వ వార్డులో పంపకం చేస్తుండగా అమీదగ్గరగల కార్డులు రిజిష్టరును తీసుకుని అందులో పేరులను మార్చి అయిదు వందదార కార్డులను తీసుకున్నారని నేరం మీద నిన్న 3 వ టౌన్ పోలీసు ఎస్. ఇ. శ్రీ వి. సత్యనారాయణ అరెస్టు చేశారు.

ఎసెన్షియల్ కమొడిటీస్ యాక్ట్ సెక్షన్ 7, ఇండియన్ పీనల్‌కోడు 420 సెక్షన్ల క్రింద శ్రీ వెంకట్రామయ్యపై కేసు నమోదు చేసి వేరు వేరు అడిషనల్ జూడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజస్ట్రేటు వారి కోర్టులో హాజరు పరచగా బెయిలు మీద విడుదల చేశారు. (వి. వి.)

కాకినాడలో దుకాణాల మూసివేత

కాకినాడలో వర్తకులు దుకాణాలను మూసివేయడానికి నిర్ణయించారు

కలెక్టర్, పోలీసు హామీనిచ్చినందున కలుగచేసుకొని ప్రజలు కనుక దుకాణాలను తెరవడానికి పూనుకొన్నారు.

వర్తకులపై కేసులు

ఆదిలాబాద్, ఆగస్టు 31

ధరల పట్టీ లేకుండా అమ్మకాలు చేస్తున్న ఇద్దరు ఎరువుల వర్తకులపైన, మరో ఇద్దరు కిరాణా వర్తకులపైన తాహశీల్దార్ శ్రీ కె. భీమారావు కేసులు రిజిష్టర్ చేశారు

దొంగనిల్వల వెలికితీత ఉద్యమంలో భాగంగా కమ్యూనిస్టు కార్యకర్తలు శ్రీయుతులు వహీదుద్దీన్ మోహా, పోశెట్టి లింగాలకుమార్ తాహశీల్దారు విజ్ఞప్తి చేసిన విమ్మట తాహశీల్దార్ వారిపై కేసులు పెట్టారు.

చిట్టివలసలో అధికధరల వ్యతిరేక ప్రదర్శన

చిట్టివలస, ఆగస్టు 31

విశాఖజిల్లా భీమిలి తాలూకా చిట్టివలసలో ఈ నెల 28వ తేదీన అధికధరల వ్యతిరేక ప్రదర్శన జరిగింది

తాలూకా కమ్యూనిస్టు సమితి, యువజన సమాఖ్య, ఇతర ప్రజా సంఘాల ఆధ్వర్యాన జరిగిన ప్రదర్శన చిట్టివలస నుండి ప్రారంభమై, చిల్లపేట, శ్రీరామపేట గుండా మూడుమైళ్ళు నడిచి, భీమిలి చేరుకొంది

తాసీల్దారుకు ప్రజాసమస్యలపైన, అధికధరలను అరికట్టుటకు చర్యలు తీసుకోవాలని కోరుతూ మెమొరాండం అందచేశారు.

తాసీల్దారుకు తాలూకా పరిస్థితిని గురించి తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ తెల్లాపు గున్నారావు, శ్రీ జి. సర్వేశం, శ్రీ అప్పారావు ప్రభృతులు వివరించారు.

తాసీల్దారు ప్రదర్శకుల నుద్దేశించి మాట్లాడుతూ డీలర్లుగాని, వ్యాపారస్తులుగాని అక్రమంగా వ్యవహరిస్తే సస్పెండ్ చేయుటకు తెలియచేయాలని, మెమొరాండంలోని మిగతా అంశాలను ప్రభుత్వ దృష్టికి తీసుకొని వెళ్ళడం జరుగుతుందని తెలిపారు.

ఆ తరువాత జిల్లా పార్టీ నాయకులు శ్రీ గుజ్జు రామమూర్తి మాట్లాడారు. ప్రదర్శనకు శ్రీయుతులు గజ్జలనారాయణ, తెడాపు గున్నారావు, గిడుతూరి సర్వేశం, బాబా గుడుమూర్తి నాయకత్వం వహించారు.

ఏ శాఖలో

విశాఖపట్నంలో ఈ నెల 28 వ తేదీన అధిక ధరల వ్యతిరేక ప్రదర్శన జరిగింది.

ప్రదర్శనకు శ్రీయుతులు ఎం. అంజనేయులు, (తాలూకా సమితి కార్యదర్శి) శ్రీ వి. వి. రామారావు నాయకత్వం వహించారు.

ప్రదర్శనలో వివిధ కార్మిక సంఘాలకు

మిగతా 2 వ పేజీలో

ప్రధానిపై హక్కుల తీర్మానానికి యత్నం

లోక్‌సభలో తీవ్ర వాగ్యుద్ధం

న్యూఢిల్లీ, ఆగస్టు 31

దిగువసభ లైవెన్సుల సంపాయిండ్ దానికి పార్లమెంటు సభ్యుల సంతకాలను పోర్టరీ చేసిన విషయంపై పార్లమెంటరీ కమిటీచేత దర్యాప్తు చేయించాలన్న తీర్మానాన్ని ఉపసంహరించు కోవాలని కాంగ్రెస్ పార్టీ సభ్యులను ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ వత్తిడి చేశారనీ, అలా చేయడం సభా హక్కులను భంగకరమని ఆమెపై సభా హక్కుల తీర్మానాన్ని ప్రవేశపెట్టడానికి యస్. సి. సభ్యులు శ్రీ మధు దండవతే, సూర్యనారాయణ శ్రీ కోటేశ్వరమ్మ బాసు సిండికేటు సభ్యులు యస్. యస్. మిశ్రా నేడు లోక్‌సభలో ప్రయత్నంచేశారు.

దీనిపై 30 నిముషాలాటు చర్చ జరిగి నది కాంగ్రెస్‌పార్టీ సభ్యులను ప్రధాని వత్తిడి చేయలేదని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి రఘురామయ్య చెప్పాడు. సభాహక్కుల ఏ విషయాన్ని స్పీకర్‌కో సంప్రదించవలసిందిగా డిప్యూటీ స్పీకర్ స్వెల్ ప్రతిపక్ష సభ్యులకు సలహాఇచ్చారు.

ఈ విషయానికి సంబంధించి అన్ని అంశాలను పరిగణలోనికి తీసుకోవాలి పార్లమెంటు సభ్యుని పదవు ప్రతిష్ఠకు సంబంధించిన విషయాన్ని ఇయిత ఎవరికో వదలి వెయడం సుందిది కాదని అయన అన్నారు.

దిగువసభ లైవెన్సుల కుంభకోణంపై సి. వి. జ దర్యాప్తు జరుపుతున్న దృష్ట్యా పార్లమెంటరీ కమిటి దర్యాప్తుకోసం డిమాండ్ చేయవద్దని ప్రధాని చెప్పినట్లు తెలుస్తున్నదని యిది అభ్యంతరకరం అని ప్రతిపక్ష సభ్యులు అన్నారు.

లోకసభ ఒక ప్రక్క ఈ విషయాన్ని చర్చించుకుంటుండగా, పార్లమెంటరీ కమిటీ దర్యాప్తుకోసం అనేక తీర్మానాలు తన్నుకు రాసుండగా ప్రధాని, రఘురామయ్య కాంగ్రెస్ సభ్యులపై వత్తిడి తెచ్చారని విమర్శించారు దీనికి సాక్ష్యం పత్రికలలో వచ్చిన వార్తలేనని అన్నారు

దర్యాప్తును కోరుతూ ప్రవేశపెట్టిన తీర్మానం మీద కాంగ్రెసు సభ్యులు భోలా రౌత్, రామ్‌సేవక్ ప్రసాద్‌సింగ్‌లు తమ పేర్లను ఉపసంహరించుకొన్నారని వారు తెలిపారు.

ఇవి ఆరోపణలు తప్ప వేరుకాదని రఘురామయ్య అన్నారు.

ఈ సమస్యను కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ లో చర్చించారన్న ఆరోపణలను ప్రస్తావిస్తూ సభలో ఒక సమస్య వస్తున్నప్పుడు దంపతి ధానిని ఏ రాజకీయపార్టీ ఎందుకు చర్చించకూడదు అని రఘురామయ్య అన్నారు పార్టీల్లో అలాంటి చర్చలు జరగకుండా ప్రజాస్వామ్యం ఎలా నడిచేస్తుంది ? అని అడిగారు.

ప్రధానిపై సభాహక్కుల తీర్మానాన్ని అనుమతించి విషయమై చర్చ జరగాలన్నారు స్పీకర్ జి. యస్. ధిల్లాన్ నేడు తిరస్కరించారు.

కొన్ని తీర్మానాలు వచ్చాయనీ, అటువంటి సమయంలో చర్చకు తీసుకొంటామనీ స్పీకర్ అన్నారు

సోమవారం తన నిర్ణయాన్ని ప్రకటించే ముందు తమ అభిప్రాయాలను విన్నవని మధుదండవతే ప్రభృతులు కోరారు. పరిణామగా సభలో గందరగోళ పరిస్థితి ఏర్పడింది. చర్చ కూడదని కాంగ్రెస్ సభ్యులు కేకలు వేశారు. అసలు సమస్య అంతా కాంగ్రెస్ సభ్యులదే కదా అని మధుదండవతే అన్నారు

ప్రధాని వత్తిడిమీద కాంగ్రెస్‌సభ్యులు తమ పేర్లను తీర్మానం నుండి ఉపసంహరించుకున్నారని తెలిసాయే అన్నారు.

లోకసభ బులెటిన్‌లో ప్రకటించినప్పటికీ, తీర్మానాన్నుండి ఉపసంహరించుకునే హక్కు సభ్యులకు ఉందని స్పీకర్ అన్నారు.

తరువాత ప్రతిపక్ష, ప్రభుత్వ పక్ష సభ్యుల మధ్య వాగ్యుద్ధం జరిగింది. అప్పుడు ధిల్లాన్ డిప్యూటీ స్పీకరను పిలిచి బయటకు వెళ్ళారు.

స్పీకర్ స్థానంలో కూర్చున్న తరువాత గూడా యస్. యస్. మిశ్రా ఏదో కూర్చాడాడు.

"పార్లమెంటరీ వ్యవహారాలమంత్రిచేసిన దుశ్చర్య ఎలా అనుమతింపబడుతుందో మేమూ చూస్తాం" అని మిశ్రా అన్నారు.

సభలో కొంత ప్రశాంత పరిస్థితి ఏర్పడ్డ అనంతరం ప్రతి సభ్యునికి రెండు నిముషాలు కేటాయిస్తానని వారి అభిప్రాయాలు చెప్పవచ్చునని స్వెల్ అన్నారు.

తరువాత రెండవసారి సభ్యులు తమ అభిప్రాయాలను చెప్పారు. గందరగోళం జరిగింది. సభాహక్కుల తీర్మానం ఎవరి లోనికి పోనప్పటికీ, అయితే, తీర్మానం సభలో చర్చకు పెట్టేముందు ఏ సభ్యుడైనా తన పేరును ఉపసంహరించుకోవచ్చునని డిప్యూటి స్పీకర్ అన్నారు.

అలాగే సభలో తీర్మానం ప్రవేశపెట్టిన తరువాత గూడా సభ్యుడు తన పేరును ఉపసంహరించుకోవచ్చునని అన్నారు.

ప్రధాని తరుపు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి మాట్లాడగూడదన్న మిశ్రా అభిప్రాయాలను సమర్థించలేనని స్వెల్ అన్నారు.

లేని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం

మహేంద్ర ఆశ్చర్యం

హైదరాబాద్, ఆగస్టు 31

మంత్రి గంజ్ గైరిండింగ్ మిలలో కత్తిమిర్చి, ఉల్లి హోల్డియాలపై ప్రభుత్వాధికారులు దాడి చేశారని ఉదయం పత్రికల్లో వచ్చినవార్తలుచూసి విస్తుపోయానని శాసనమండలి సభ్యులు శ్రీ కె ఎల్ మహేంద్ర నేడిక్కడ ప్రకటించారు.

ఈ రోజు పత్రికా గోష్ఠిలో కూడా ఆరోగ్యమంత్రి ఆదేవిషయం చెప్పుకున్నట్లు వార్తా సంస్థలద్వారా తెలిసిందన్నారు.

అసలు సంగతి ఇది: మంత్రిగంజ్‌లో కత్తి శేంద్రాన్ని విద్యార్థి యువజనులు కమ్యూనిస్టు వలంటీర్లుకలిసి పట్టారు. అక్కడ నాలుగు గంటలు చేసిన ప్రదర్శనలు జరిపారు. ఈ విషయాన్ని శ్రీ జానమద్దిగర కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ అమరాకరావు రెండుపార్టీల తెలిసిన తర్వాతగాని అయన రాలేదు

వలంటీర్లు అయనను తీసుకెళ్ళి విత్తనాలను స్వయంగా చూపారు తగినతర్కకు షుడ్‌ఇన్ స్పెక్టర్లు మరియు సంబంధిత అధికారులు వంతవాడుగిసి, చుచ్చుమనుపుడ్ ఇన్ స్పెక్టర్ తీసుకువెళ్ళి వరకూ వలంటీర్లు అక్కడే ఉన్నారు. వాస్తవాలు ఇలాఉంటే అది తమ దాడిగా చెప్పుకోవడమే దాగుంటుంది మంత్రి అనుకున్నారేమో: మంత్రి విచారణ చేసిన ప్రకటనను అయనే ఒకసారి తనిఖీ చేస్తే మంచిదని చెప్తున్నాడు.

కత్తి కర్మాగారాన్ని కనిపెట్టి అత్యద్భుత కృత్యాన్ని చేసిన వలంటీర్లను అభినందిస్తున్నాం. కత్తి దొంగనిల్వలు ఎక్కడ జరుగుతున్నప్పటికీ ఆ సమాచారాన్ని హిమాయత్ నగర్‌లో కమ్యూనిస్టుపార్టీ కార్యాలయానికి తెలపాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాము.

నూజిలాండ్ ప్రధాని కిర్క్ మృతి

వెల్లింగ్టన్, ఆగస్టు 31

న్యూజిలాండ్ ప్రధానమంత్రి నార్మన్ కిర్క్ నేడిక్కడ వెల్లింగ్టన్ ఆస్పత్రిలో మరణించారు అయన వయసు 51 అయిన న్యూజిలాండ్ విదేశాంగమంత్రి కూడా.

వైద్య సంబంధాన్ని అతు బాధలాలు పూర్తి విశ్రాంతి తీసుకుంటున్నారు. నేడు హఠాత్తుగా గుండె ఆగి ఎలాంటి బాధాలేకుండా మరణించారు

కిర్క్ సహాయకుడు హాగ్ బాబ్ ప్రస్తుతం ప్రధాని, విదేశాంగమంత్రి పదవులను నిర్వహిస్తాడు 1972 డిసెంబరు ఎన్నికల్లో లేబరుపార్టీ విజయం పొందిన సమయం కిర్క్ అధికారం చేపట్టాడు.

వాషింగ్టన్, ఆగస్టు 30

అమెరికా అధ్యక్షులు గెరాల్డ్ ఫోర్డ్ త్వరలో యూరప్ నాయకులతో చర్చలు జరపాలనుకుంటున్నారని వైట్‌హౌస్ వర్గాలు వెల్లడించాయి.

యూరప్ నాయకులతో చర్చలు జరపాలనుకుంటున్నారు కాబట్టి, అయన త్వరలో యూరప్‌లో పర్యటిస్తారనుకోరాదని ఆ వర్గాలు వివరించాయి.

ఇండెన్ గ్యాస్ కొరత

మద్రాస్, ఆగస్టు 31

దక్షిణ భారతదేశంలో కేరళ తప్ప మిగతా రాష్ట్రాల్లో అక్టోబర్ మొదటివారం తరువాత ఇండేన్ వంటగ్యాస్ కొరత తలెత్తుతుంది.

ఈగ్యాస్‌ను ఉత్పత్తిచేసే మద్రాసుకర్మాగారాన్ని పెస్టైంబర్ మూడవతేదీనుండి 3 వారాలపాటు మూసివేస్తారు. కర్మాగారం వార్షిక నిర్వహణ కోసం పైతన్య తీసుకుంటున్నామని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ బ్రాంచి మేనేజర్ శ్రీ సి కె వి.రావు నేడిక్కడ చెప్పారు కర్మాగారం మూసివేసిన కాలంలో మిగిలి ఉన్న గ్యాస్‌ను సమంగా సరఫరాచేసి, లోటును భర్తీ చేసేందుకు అవసరం కిరోసిన్ విడుదల చేస్తామని చెప్పాడు.

కొచ్చిన్‌లో శక్తికర్మాగారం ఉన్నందున కేరళలో ఇండేన్‌గ్యాస్ కొరత ఉండదేమో. మద్రాసు కర్మాగారం మూసివేసిన కాలంలో పొదుపుగా 3 వేల సిలెండర్లు రిజర్వు చేసి ఉంచుతాం దానితో కార్పొరేషన్ వద్ద 20వేల సిలెండర్లు మాత్రం ఉంటాయి. అయితే ఈ ప్రాంతంలోని మొత్తం 30వేల మంది వినియోగదారులకు 40 వేల హోల్డర్లకు వెలకు 1 లక్ష 25 వేల సిలెండర్లు కావాల్సి ఉంటుంది కొరత కాలంలో గృహకోయోగాలకు, హోల్డర్లకు 2.1 నిష్పత్తిలో సరఫరా జరుగుతుంది

ప్రతి ప్రాంతంలో కార్పొరేషన్ సేల్స్ ఆఫీసర్లు పర్యటిస్తారు. పరిస్థితి పుస్తకాలు తెరవడం జరుగుతుంది.

భూసంస్కరణల చట్టం అమలుకు తక్షణ చర్యలు

రాష్ట్రప్రభుత్వానికి శ్రీ వై.వి. కృష్ణారావు విజ్ఞప్తి

హైదరాబాద్, ఆగస్టు 31

ఆంధ్రప్రదేశ్ భూ సంస్కరణల చట్టం (1973) రాజ్యాంగం 9 వ షెడ్యూల్‌లో చేర్చుకోబడింది కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చట్టం అమలుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రదేశ్ రైతు సంఘ అధ్యక్షులు శ్రీ వై వి కృష్ణారావు (ఎం. ఎల్. సి.) నేడిక్కడ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు

ఈ చట్టాన్ని 1972 లో రాష్ట్ర ఉభయ శాసన సభలు ఆమోదించాయి దరిమిలా 1973 జనవరిలో దానికి రాష్ట్రపతి ఆమోద ముద్ర లభించింది

ఆంధ్రప్రదేశ్ భూసంస్కరణల చట్టం (1973) లోని విషయ వివరణలను సవివరంగా ప్రచురించాలని, ప్రగతిశీలవాదులకూ, తీవ్ర భూసంస్కరణలను కోరే పార్టీలు, ప్రజాసంఘాల ప్రతినిధులకు లాండ్ ట్రిబ్యునల్స్ ఏర్పాటు చేయాలని అయన రాష్ట్రప్రభుత్వానికివిజ్ఞప్తి చేశారు.

ఈ చట్టం అమలును, తదితర భూసంస్కరణ చర్యల అమలును పరిశీలించడానికి రాష్ట్రస్థాయిలో భూసంస్కరణలకమిషన్‌ను ఏర్పాటుచేయాలని కూడా శ్రీ వై. వి. కృష్ణారావు రిమాండ్ చేశారు

పైన సూచించిన చర్యలను ప్రభుత్వం చేపడుతుందన్న ఆశాభావాన్ని ఆయన తన ప్రకటనలో వ్యక్తం చేశారు.

భూపేష్ వాఖ్యలపై ఒరిస్సా ఐ.ఎ.యస్. అసోసియేషన్ తీర్మానం

రాజ్యసభలో విమర్శ

న్యూఢిల్లీ, ఆగస్టు 30

ఒరిస్సా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ యం. రామకృష్ణయ్య పైసభలో కమ్యూనిస్టుపక్ష నాయకుడు శ్రీ భూపేష్‌గుప్తాచేసిన కొన్ని వ్యాఖ్యలపై ఒరిస్సా ఐ ఎ యస్ అసోసియేషన్ ఒక తీర్మానాన్ని ఆమోదించడానికి సంబంధించి కేంద్ర సంస్థచే విచారణ జరిపించాలన్న ప్రతిపక్ష సభ్యుల డిమాండ్‌ను హోంశాఖ డిప్యూటి మంత్రి యస్ హెచ్ మొహసిన్ నేడు రాజ్యసభలో తిరస్కరించారు

శ్రీ భూపేష్‌గుప్తా తెచ్చిన తీర్మానంపై జరిపిన చర్చకు మంత్రి సమాధానం చెబుతూ ఆ సమావేశం మొత్తం వివరాలను సంపిండ వలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని అడుగుతామని చెప్పారు.

ఐ. ఎ. యస్ అసోసియేషన్ 1973 లో యిలాంటి తీర్మానం చేయడం అంటే ఒక పార్లమెంటు సభ్యుణ్ణి, రాజ్యసభ అధ్యక్షుణ్ణి అవమానించడమేనని శ్రీ భూపేష్‌గుప్తా అన్నారు. భూపేష్ వాదనను మార్క్సిస్టు సభ్యులు ఎదేన్ మోహ్ ప్రభృతులు బలపరిచారు.

సభలో చేసిన వ్యాఖ్యకైతే తీర్మానం దశం సుందిదికాదన్న విషయాన్ని మంత్రి అంగీకరించారు

శ్రీ భూపేష్‌గుప్తా 1973 ఆగస్టు 11 న ఐ ఎ యస్ అసోసియేషన్ తీర్మానం పూర్తిపాఠాన్ని చదివి వినిపించారు అయితే రాష్ట్రప్రభుత్వం పంపిన సమాధానం కొంత విరుద్ధంగా వున్నదని మంత్రి చెప్పారు.

మంత్రిసమాధానంతో అసంతృప్తిచెందిన ప్రతిపక్ష సభ్యులు ప్రభుత్వపక్ష సభ్యులు అసోసియేషన్ చేసిన తీర్మానాన్ని విమర్శించారు. అసోసియేషన్ పంపిన వివేదికపై ప్రభుత్వం ఆధారపడకూడదన్నారు.

సిక్కిం ప్రాతినిధ్య బిల్లుపై సెప్టెంబర్ 4న లోక్‌సభలో చర్చ

న్యూఢిల్లీ, ఆగస్టు 31

పార్లమెంటులో సిక్కింకు ప్రాతినిధ్యం కల్పించేందుకు సంబంధించిన రాజ్యాంగ సవరణ బిల్లుపై సెప్టెంబరు 3న కాక 4 వ తేదీన చర్చ జరుగుతుంది.

పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ కె రఘురామయ్య నేడు లోక్‌సభలో ఈ విషయం చెప్పారు

అయితే యింతకుముందు ప్రకటించినట్లుగా వచ్చే సోమవారం బిల్లును ప్రవేశపెడతారు

ప్రారంభ సంచిక వెలువడింది !

విడి ప్రతి 50 పైసలు

ప్రజాతంత్ర

సాలు చందా రు. 25/-

సామాజిక వారపత్రిక

ఈ సంచికలో విశేషాలు

★ రాష్ట్ర రాజకీయాలలో కొత్త మలుపు
★ విషాదాంధ్ర విశాల చరితం
★ పాలనా యంత్రాంగాన్ని పట్టిపీడిస్తున్న రుగ్మతలు
★ పాడుగా మారిన లలిత కళా అకాడమీ అవార్డులు
★ 1974 లో సామాన్యులు
★ గోలాయనం - సమాజానందస్వామి
★ ఇంకా విజయవాడ, కలకత్తా ఢిల్లీ లేఖలు

సుజన పీరియాడికల్స్ నాంపల్లి స్టేషన్ రోడ్ హైదరాబాద్-500001

సోవియట్ పుస్తక ప్రదర్శన

విజయవాడ

భారత మహిళామండలి హాలులో

నేడే ఉదయం 9 గంటలకు ప్రారంభం !

కథలు, కావ్యాలు, నవలలు, జీవిత చరిత్రలు, రంగు రంగు బాల బొమ్మల పుస్తకాలు సైన్సు, టెక్నాలజీ మరియు వైద్య గ్రంథాలు, మార్క్స్, ఎంగెల్స్, లెనిన్‌ల మౌలిక రచనలు సిద్ధాంత రాజకీయ గ్రంథాలు.

10% ప్రత్యేక తగ్గింపు

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్

గ్రీస్, టర్కీలకు భద్రతాసంఘం విజ్ఞప్తి

సైప్రస్ సమస్య పరిష్కారానికి చర్చలు జరపాలని

ఐ. రా. స, ఆగస్టు 30

ఐ రా స ప్రధాన కార్యదర్శి కర్ట్ వాల్డీమ్ సహాయ సహకారాలతో సైప్రస్ సమస్య పరిష్కారానికి చర్చలు కొనసాగింపవలసిందిగా భద్రతాసంఘం వేదికపై విజ్ఞప్తి చేసింది

బ్రిటన్, ఫ్రాన్స్, ఆస్ట్రియాలు ప్రతిపాదించిన ఈ తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదింపబడింది.

సైప్రస్ సమస్యను శాంతియుతంగా పరిష్కరించడానికి అన్ని పక్షాలు ప్రయత్నించాలని తీర్మానం కోరింది

యుద్ధం మూలంగా చెల్లా చెదరై పోయిన లక్షా 10 వేల మందిని తమ స్వగృహాలకు చేరడానికి అనుమతించాలని కోరింది

సోవియట్ ప్రతినిధి సూచన

సైప్రస్ దీవి స్వాతంత్ర్య సార్వభౌమత్వాన్ని 1960 లో బ్రిటన్, గ్రీస్, టర్కీలు, రూపొందించుకున్న ఒప్పందం ఆధారంగా అర్థరహితమై పోయింది కాబట్టి అంతర్జాతీయ స్వతంత్రం గల రక్షణలను కల్పించాల్సిన అవసరం ఏర్పడిందని సోవియట్ ప్రతినిధి జాకబ్ మాలిక్ మాట్లాడుతూ అన్నాడు.

ప్రస్తుతం జాకబ్ మాలిక్ భద్రతా సంఘం అధ్యక్షులుగా వ్యవహరిస్తున్నారు. శనివారం రాత్రి ఆయన అధ్యక్ష కాల పరిమితి ముగుస్తుంది

గ్రీస్ ప్రతినిధి దేవిస్ మాట్లాడుతూ యుద్ధశరణార్థులు స్వగృహాలకు చేరడానికి టర్కీ అడంకాలు కలిగిస్తున్నదన్నారు.

తర్వాత టర్కీ ప్రతినిధి టేల్కీ ప్రసంగిస్తూ ముందు రాజకీయ సమస్య పరిష్కారమైతే తప్ప మానవతా సమస్యకు పరిష్కారం లభించదన్నారు

టర్కీ దారీయులు, గ్రీస్ జాతీయులు శాంతి భద్రతలతో జీవించేందుకు అనువైన పెద్దపెద్ద వ్యవస్థను ఏర్పాటు చేయాలని అయన సూచించాడు

చర్చలకు శాంతియుతంగా పూనుకున్నారు.

తీర్మానాన్ని ఆమోదించడంగానే భద్రతా సంఘ సమావేశం వాయిదా పడింది

నాటో సభ్యత్వం కొనసాగిస్తానని గ్రీస్

ఏథెన్స్ ఆగస్టు 30

నాటో సైనిక సంస్థలో సభ్యత్వం లేకుండా కేవలం నాటో సభ్య దేశంగా కొనసాగాలనుకుంటున్నానని నేడు గ్రీస్ ప్రకటించింది.

భూపేష్ వాఖ్యలపై ఒరిస్సా ఐ.ఎ.యస్. అసోసియేషన్ తీర్మానం

రాజ్యసభలో విమర్శ

న్యూఢిల్లీ, ఆగస్టు 30

ఒరిస్సా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ యం. రామకృష్ణయ్య పైసభలో కమ్యూనిస్టుపక్ష నాయకుడు శ్రీ భూపేష్‌గుప్తాచేసిన కొన్ని వ్యాఖ్యలపై ఒరిస్సా ఐ ఎ యస్ అసోసియేషన్ ఒక తీర్మానాన్ని ఆమోదించడానికి సంబంధించి కేంద్ర సంస్థచే విచారణ జరిపించాలన్న ప్రతిపక్ష సభ్యుల డిమాండ్‌ను హోంశాఖ డిప్యూటి మంత్రి యస్ హెచ్ మొహసిన్ నేడు రాజ్యసభలో తిరస్కరించారు

శ్రీ భూపేష్‌గుప్తా తెచ్చిన తీర్మానంపై జరిపిన చర్చకు మంత్రి సమాధానం చెబుతూ ఆ సమావేశం మొత్తం వివరాలను సంపిండ వలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని అడుగుతామని చెప్పారు.

ఐ. ఎ. యస్ అసోసియేషన్ 1973 లో యిలాంటి తీర్మానం చేయడం అంటే ఒక పార్లమెంటు సభ్యుణ్ణి, రాజ్యసభ అధ్యక్షుణ్ణి అవమానించడమేనని శ్రీ భూపేష్‌గుప్తా అన్నారు. భూపేష్ వాదనను మార్క్సిస్టు సభ్యులు ఎదేన్ మోహ్ ప్రభృతులు బలపరిచారు.

సభలో చేసిన వ్యాఖ్యకైతే తీర్మానం దశం సుందిదికాదన్న విషయాన్ని మంత్రి అంగీకరించారు

శ్రీ భూపేష్‌గుప్తా 1973 ఆగస్టు 11 న ఐ ఎ యస్ అసోసియేషన్ తీర్మానం పూర్తిపాఠాన్ని చదివి వినిపించారు అయితే రాష్ట్రప్రభుత్వం పంపిన సమాధానం కొంత

ప్రతిపక్ష సభ్యులు ప్రభుత్వపక్ష సభ్యులు అసోసియేషన్ చేసిన తీర్మానాన్ని విమర్శించారు. అసోసియేషన్ పంపిన వివేదికపై ప్రభుత్వం ఆధారపడకూడదన్నారు.

చౌక ధరలకు నాణ్యమైన బట్టలు

రోజువారీ వాడుకకు - మల్లులు, కోరాలు, లాంగ్‌క్లాత్‌లు, తెలుపు, కాకి, బ్లూ డ్రిల్లులు, కేస్మెంట్లు, షర్టింగులు, కోటింగులు, చాపులు, చీరలు, సరసమైన మిల్లు ధరలకు లభించును

లక్ష్మి జనరల్ స్టోర్స్

బీ సెంటు రోడ్డు విజయవాడ-2



విశాలాంధ్ర

1974 సెప్టెంబరు 1 ఆదివారం

అరెస్టు చెయవలసింది ఎవరిని?

దేశ మంతటా దొంగ నిల్వలను వెలికితీసే ఉద్యమం ప్రారంభ మయింది. భారతకమ్యూనిస్టు పార్టీ, యితర ప్రజాసంఘాల కార్యకర్తలు ఎక్కడికక్కడ కార్యరంగంలోదిగి ఇన్నాళ్ళుగా ప్రజలకు లభ్యంకాని కంట్రోలు ధరలను మించి అమ్ముబడ అత్యవసర సరకులను బైటికిలాగి ప్రజలకు అమ్మించుతున్నారు. ఈ సరకులకు నిజమైన కొరత లేదనీ, అధిక లాభార్జనకోసం దాచివేసి కృత్రిమ కొరత కల్పించారనీ ఇప్పుడు స్పష్టంగా తేలిపోతోంది.

సరకులను దొంగతనంగా దాచివేయడం చట్టవిరుద్ధం. కంట్రోలు ధరలకు మించి అమ్మడం అంతకంటే చట్టవిరుద్ధం. కాని ప్రభుత్వ కళ్ళ ఎదుటగానే, పోలీసుల ఎదురుగానే ఈ చట్టవిరుద్ధ చర్యలు ఇన్నాళ్ళుగా సాగిపోతున్నాయి. కనీసం ఇప్పుడు కమ్యూనిస్టు వాలంటీర్లు ఇతర ప్రజాసేవకులు కార్యరంగంలోదిగి అక్రమ నిల్వలను బైటికి లాగుతూంటే- ఈ అక్రమ నిల్వలు చేసినవారిని, అధిక ధరలకు అమ్మేవారిని, దొంగరవాణా చేసేవారిని-అరెస్టుచేసి కేసులు పెట్టడానికి పూనుకోవాలి. వలంటీర్లకు తోడ్పడాలి, సహకరించాలి. ఆ విధంగా కొన్ని ప్రాంతాల్లో రెవిన్యూ అధికారులు, పోలీసు అధికారులు సహకరించుతున్నమాట వాస్తవమే.

కాని మరికొన్నిచోట్ల రెవిన్యూ అధికారులు, ముఖ్యంగా పోలీసు అధికార్లు అక్రమ నిల్వలను బైటికి లాగుతున్న కమ్యూనిస్టు వాలంటీర్లను, ప్రజాసేవకులను అరెస్టు చేయడం, వారిపై లాఠీఛార్జి చేయడం గర్హనీయం.

దొంగ నిల్వలను వెలికితీసి ప్రజలకు కంట్రోలు రేట్లకు అమ్మించుతున్న కమ్యూనిస్టు తదితర ప్రజా సంఘాల వలంటీర్లను ఎందుకు అరెస్టు చేయాలి? వారిపై లాఠీఛార్జీలు ఎందుకు చేయాలి? కేసులు పెట్టి వారికి శిక్షలు విధించడం ఏ న్యాయం? అరెస్టులు చేయవలసింది ఎవరిని? సంఘ వ్యతిరేకులనా? సంఘ సేవకులనా? ప్రభుత్వం ప్రజల సహకారం తీసుకోవడం అంటే ఇదేనా?

అక్రమ నిల్వదారులపైనా, బ్లాక్ మార్కెటీర్లపైన, చర్యలు తీసుకోవాలనీ, అందుకు ప్రజలు సహకరించాలనీ, ప్రధాని ఇందిరాగాంధీ, ఆర్థిక మంత్రి చావన్ తదితరులు రోజూ ఉపన్యాసాలు చెబుతూనే ఉన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలుకూడా దొంగ నిల్వలను వెలికితీసే ఉద్యమం ప్రారంభించాలని ఎ. ఐ. సి. సి.లో నాయకులందరూ గంభీరోపన్యాసాలు చేశారు.

కాని కాంగ్రెస్ నాయకులు వారి కార్యకర్తలు దేశంలో ఎక్కడా దొంగ నిల్వలను బైటికిలాగే ఉద్యమం ఇంతవరకు ప్రారంభించలేదు. రాష్ట్ర కాంగ్రెస్ నాయకులుగాని, జిల్లా తాలూకా, కాంగ్రెస్ నాయకులుగాని, ఒక వైపు ప్రజలు అధిక ధరలతో తల్లడిల్లిపోతూంటే అక్రమనిల్వలు, బ్లాక్ మార్కెట్ యథేచ్ఛగా సాగిపోతూంటే తమ్ముకానట్లు మాట్లాడకుండా కూచుంటున్నారు. "అది మా పనికాదు" అన్న ధోరణిలో వ్యవహరించుతున్నారు. ప్రజలు పోల్చేనా వారికి కావలసింది? ప్రజలుపడే దుర్భరయాతన సంగతి వారికి అక్కరలేదా?

దేశ వ్యాపితంగా ప్రారంభమైన దొంగ నిల్వల వ్యతిరేక ఉద్యమంలో దేశభక్తులైన వారందరూ వారు ఏ పార్టీకి చెందినవారైనప్పటికీ పాల్గొనడం వారి విధ్యుక్త ధర్మం. అదే వారి చిత్తశుద్ధికీ, నిజాయితీకీ గీటురాయి కాగలదు.

బీహార్ కాంగ్రెస్‌లో కుమ్ములాటలు

ముఖ్యమంత్రి గఫూర్ తొలగింపుకు విజ్ఞప్తి

100మందిలెజిస్లేటర సమావేశంతీర్మానం

పాట్నా, ఆగస్టు 30

బీహార్ రాష్ట్ర శాసనసభాపార్టీ నుండి ముఖ్యమంత్రి శ్రీ అబ్దుల్ గఫూర్ విశ్వాసం పొందాలని కాంగ్రెస్ అధిష్ఠాన వర్గం ఆదేశించాలని కోరుతూ 100 మంది బీహార్ కాంగ్రెస్ లెజిస్లేటర్లు నేడొక సమావేశంలో తీర్మానించారు.

ఆయన స్థానంలో పార్టీకొత్త నాయకుణ్ణి ఎన్నుకునేందుకు అనుమతివ్వాలని కూడా ఆ తీర్మానంలో అధిష్ఠానవర్గాన్ని కోరారు.

బీహార్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు, శాసన సభ్యులు శ్రీ విద్యాకరణ్ విచారణలో శాసనసభ మాజీ స్పీకర్ శ్రీ రామ్ నరేష్ పాండేల అధ్యక్షతన యీ సమావేశం జరిగింది.

శ్రీ గఫూర్ ఒక వివాదాస్పద మైన వ్యక్తిగా తయారయ్యాడని, నాయకునిగా ఆయన యింకెంతో కాలం కొనసాగే వరిస్థితి లేదని తీర్మానం పేర్కొన్నది.

అధిష్ఠానవర్గంతో సంప్రదించి వీలైనంత త్వరలో శ్రీ గఫూర్ విశ్వాసం పొందేందుకు సమావేశం ఏర్పాటు చేసేందుకు పార్టీ కార్యదర్శి శ్రీ శివదరణ్‌సింగ్‌కు అధికార మిచ్చారు.

విశ్వాసం ప్రకటిస్తూ 24గురు శాసన సభ్యుల టెలిగ్రాంలు

ప్రధానివద్ద, బీహారు ముఖ్యమంత్రి శ్రీ గఫూర్‌పట్ల విశ్వాసాన్ని ప్రకటిస్తూ 24 గురు హరిజన, ఆదివాసి శాసనసభ్యులు నేడు ప్రధాని, కాంగ్రెసు అధ్యక్షునికి, కేంద్ర హోం మంత్రికి సంయుక్తంగా టెలిగ్రాంలు పంపారు.

శ్రీ గఫూర్ నాయకత్వాన్ని మార్చాలని డిమాండ్ చేస్తూ 21 మంది హరిజన, ఆదివాసీ లెజిస్లేటర్లు అధిష్ఠాన వర్గానికి టెలిగ్రాంలు పంపినట్లు పత్రికలలో వచ్చిన వార్తలపట్ల వారు ఆశ్చర్యం ప్రకటించారు. మెజారిటీ హరిజన, ఆదివాసి లెజిస్లేటర్లు అలాంటి టెలిగ్రాంలు పంపలేదని తెలిపారు.

(శ్రీనగర్, ఆగస్టు 31

సరిహద్దు ప్రాంతంలోని లడక్ జిల్లాలో వారంరోజులపాటు పర్యటించి నేడు తిరిగి శ్రీనగర్ చేరుకున్నాడు.)

తణుకులో 310బస్తాల ఎరువుల స్వాధీనం

తణుకు, ఆగస్టు 30

అక్రమ రూపాయల విలువచేసే 310 బస్తాల రసాయనిక ఎరువులు బస్తాలను యమహా, విద్యార్థి సమాఖ్య, కమ్యూనిస్టు పార్టీ, అఖిలభారత రైతుసంఘం మిత్రులు కార్యకర్తలు వెలికితీశారు.

ఈనెల 28 వ తేదీన వివిధ సంఘాల వాలంటీర్లు దాదాపు 800 మంది కార్యకర్తలుదొంగనిల్వలను వెలికితీయాలని అని విజ్ఞాపనిస్తూ కొవ్వూరు గోపాలరెడ్డి రసాయనిక ఎరువుల గోదాము వద్దకు వెళ్ళి పికెటింగ్ చేశారు. ఈరోజు తణుకు తహశీల్దారు, సర్కిల్ యిన్‌స్పెక్టరు, టౌను ఇన్‌స్పెక్టరులు పోలీసు బలగంతో వచ్చి గోపాలరెడ్డికి కబురు చేయగా ఆయన గ్రామంలో లేరని తెలియచేశారు. ఆ తర్వాత గోదాము తాళాలు వగలకొట్టి 101 బస్తాల యూరియా అమ్మోనియం సల్ఫేట్ లను స్వాధీనం చేసుకున్నారు.

అనంతరం ఈ కార్యకర్తలు శ్రీగోపాలరెడ్డికి చెందిన మరో మూడు గోదాన్లకు వెళ్ళగా చీకటి పడినందున గోదాన్లను సీలు వేసి వెళ్ళారు. ఆ గోదాన్ల సీళ్ళను యీరోజు వగలకొట్టి 209 బస్తాల ఎరువులను వెలికితీశారు. ఎరువుల బస్తాలను కోవరేటివ్ మార్కెటింగ్ సొసైటిగోదాన్లకు తరలించారు.

అమ్మోనియంలో కలిపేందుకు వుద్దేశించిన 13 ఉన్ను బస్తాలను గోదాన్లనుండి స్వాధీనం చేసుకున్నారు.

గోదాన్లనుండి స్వాధీనం చేసుకున్న ఎరువులను రసాయనిక పరీక్షకు పంపాలని గోపాలరెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని వాలంటీర్లు డిమాండ్ చేశారు.

ఈ వ్యాపారి అమ్మోనియాలో ఉన్ను, పెద్దూరలో కిరోసిన్‌ను కల్తీచేసి యిటీవల కాలంలో అపార రూపాయలు సంపాదించాడు.

రాజమండ్రి వద్ద

గత బుధవారం సబ్‌కలెక్టర్ వీరభద్రపురం గ్రామంలోని ఒక ఇంట్లో 73 బస్తాల ఎరువుల స్వాధీనం చేసుకున్నారు.

ఎరువుల బస్తాలను వ్యవసాయ శాఖకు అప్పగించారు.

తెనాలిలో 2 వేల లీటర్ల కిరోసిన్ అమ్మకం

తెనాలి, ఆగస్టు 30

గుంటూరుజిల్లా తెనాలిలో ఈరోజు విద్యార్థి యువజన సమాఖ్యల కార్యకర్తలు 2 వేల లీటర్ల కిరోసిన్‌ను కంట్రోలుధరకు ప్రజానీకానికి అమ్మించారు.

డీలర్లు కార్డులపై వరపరా చేయనందున ప్రజలను సమీకరించి, తహశీలుదారునుండి అనుమతిపొంది ఈవంటి కార్యక్రమాన్ని కార్యకర్తలు నిర్వహించారు.

గుడివాడలో

గుడివాడ, ఆగస్టు 30

గుడివాడవట్టణ, పామర్రు గ్రామానికి చెందిన కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలు నేడిక్కడ దొంగతనంగా నిల్వచేసిన నూనె లను, పప్పులను వెలికితీశారు.

దాదాపు 100 మంది కార్యకర్తలు పాతబస్టాండులోని 10 కమిషన్ కొట్లవద్దకు వెళ్ళగా యజమానులు షాపులకు తాళాలు వేసి వెళ్ళారు. ఆయితే పార్టీ కార్యకర్తలు అక్కడే బైఠాయించి ఇరవైమందితో విషయం తెలుసుకుని గుడివాడ ఆర్. డి. ఓ. యితర పోలీసు అధికారులు వచ్చి కొట్లకు తాళాలు తెరిపించారు.

ఆ తర్వాత పార్టీ కార్యకర్తలు కొట్లలో నిల్వలను తనిఖీ చేశారు. వేలకొలది నూనె డబ్బాలు, డాల్డా డబ్బాలు, బట్టల పోడా, పప్పులు లభించినవట్టాయి.

స్వాధీనం చేసుకున్న యీ వస్తువులను సాయంత్రం ఆరు గంటల నుండి విజయవాడ మూవర్స్‌బజార్ దరలపై ప్రజలకు అమ్మటం ప్రారంభించారు.

బూరగడ్డ నారాయణ అనే వ్యాపారి షాపు తాళాలు తెరవగా 270 డజన్ల అక్కు, 143 డజన్ల చిన్న అక్కు, 140 డజన్ల కెర్సోనా, 200 డజన్ల అక్కు సుప్రీం, 400 డజన్ల రిమ్, 300 డజన్ల వర్ప్, 215డజన్ల యితర రకాల పప్పులు దొరికాయి. వీటిని పట్టణంలోని రేషన్ షాపులద్వారా ప్రజలకు అమ్మగలమని ఆర్. డి.వో. తెల్పారు.

గుంటూరులో

గుంటూరు, ఆగస్టు 30

గుంటూరులో కమ్యూనిస్టు కార్యకర్తలు నేడు కాకునూరివారి తోటలో ఒక వ్యాపారి నుండి కొబ్బరి నూనెను కిలో రు. 10 చొప్పున పంచాలని ప్రజలకు అమ్మించారు.

మార్కెట్‌లో కొబ్బరినూనె ధర రు. 16 నుండి రు. 17 వరకు ఉంది, ఉపయోగించి యరిలింగం భవన్‌నుండి కార్యకర్తలందరూ ప్రదర్శనగా బయల్దేరి కాకుమాని వారి తోటకు వెళ్ళారు. ప్రదర్శనకు కార్మిక నాయకులు శ్రీ కె. చెన్నయ్య, విద్యార్థి నాయకులు శ్రీ నాగార్జున సాంబశివరావు మహిళా నాయకులు వి హైమావతి, మాజీశాసనసభ్యుడు నాయకత్వం వహించారు.

విజయవాడలో

విజయవాడ, ఆగస్టు 30

విద్యార్థి ఫెడరేషన్ విజయవాడ నాయకార్యకర్తలు యీరోజు పాతబస్టాండులోని హోటల్ పేపరు దుకాణాల వద్దకు వెళ్ళి దస్తా రూపాయి చొప్పున 200 మంది విద్యార్థులకు 800 దస్తాల తెల్ల కాగితాలు అమ్మించారు.

తెల్ల కాగితాల దస్తా రు. 1.35 పైన అదనపు పన్ను వసూలు చేస్తున్నారు. ఈ కార్యక్రమం రేపుకూడా కొనసాగుతుంది. కాపలిస్తే తిరిగి వేరే మార్గాల్లో 12 గంటలకు తెలిసే విధంగా రాత్రంతా పద్దతిగా విద్యార్థి నాయకులు శ్రీ కె. సుబ్బరాజు ఒక ప్రకటనలో తెలిపారు.

ఈరోజు కాగితాలు అమ్మకం అయిన తర్వాత లెనిన్ భవన్‌వద్ద జరిగిన విద్యార్థుల సమావేశంలో ప్రదేశ్ విద్యార్థి ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ కొల్లిపర్తి వెంకటరావు మాట్లాడుతూ పెట్రోలియం నిల్వలుకువరకు కొనసాగే దొంగ నిల్వల వెలికితీత, అధిక ధరల వ్యతిరేక పోరాటంలో పిల్లలందరు 2 నుండి 4 వరకు జరిగే మోనో కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు.

బ్యాంకు ఉద్యోగుల ప్రదర్శనలు

విజయవాడ, ఆగస్టు 28

నేడిక్కడ స్తంభనకు దిరవనగా దేశవ్యాపిత ప్రదర్శనలలో భాగంగా నేడు విజయవాడలోని 16 బ్యాంకులకు చెందిన వందలాది ఉద్యోగులు పెద్ద ప్రదర్శన జరిపారు. పాతబస్టాండులో ఆంధ్రబ్యాంకు నుండి బయలుదేరిన ఈ పూరేగింపులో అధిక ధరలను అరికట్టాలనీ, దళారీ వ్యాపారులను బాంకు అధ్యక్షులు ఉపసంహరించాలనీ, నిత్యవినియోగపడే వస్తువులు అన్నింటినీ ప్రభుత్వమే పంపకం చేయాలనీ, దొంగనిల్వలను వెలికితీయాలనీ, దొంగనిల్వదారులను కఠినంగా శిక్షించాలనీ నినాదాలు యిచ్చారు.

విద్యార్థి వసతులకు స్టైపెండ్ పెంపు

మంత్రి ప్రకటన

హైదరాబాదు, ఆగస్టు 31

రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థి వసతుల స్టైపెండ్‌ను పెంచింది అరోగ్య శాఖమంత్రి శ్రీ కె. రాజమల్లు నేడిక్కడ పత్రికా సమావేశంలో ప్రకటించారు.

ఈ పెంపువల్ల ప్రభుత్వానికి ఏటా రు. 14 లక్షల 48 వేల అదనంగా ఖర్చవుతుందన్నారు.

మొదటి సంవత్సరం విద్యార్థి వసతుల స్టయిపెండును రు. 85 నుంచి 100కి రెండవ సంవత్సరం విద్యార్థి వసతుల స్టయిపెండ్‌ను రు. 75 నుంచి 110 కి ప్రభుత్వం పెంచిందని ఆయన తెలిపారు

మూడవ, నాలుగవ సంవత్సరం విద్యార్థి వసతులకు రు. 80 నుంచి రు. 120 కి పెంచారన్నారు.

ఈ స్టైపెండ్ పెంపు ప్రస్తుతానికి 962 మందికి వర్తిస్తుందనీ, గతంలో వసతుల కల్పనకు మొత్తం రు. 3180 ఖర్చుకాగా ఇప్పుడా మొత్తం 7380 కి పెరిగిందని ఆయన అన్నారు.

హైదరాబాద్, సికింద్రాబాద్ విశాలవట్టణం, వరంగల్ నగరాల్లోని స్టాఫ్‌నర్సుల ఇంటిఅద్దె అలవెన్సు రు. 40 నుంచి రు. 50 కి పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. దీనివల్ల 937 మంది స్టాఫ్‌నర్సులకు ప్రయోజనం కలుగుతుందన్నారు.

దానివల్ల ప్రభుత్వానికి ఏటా లక్ష అరువేల రూపాయలు అదనంగా ఖర్చవుతుందని అన్నారు.

శ్రీ జెట్టి ప్రమాణ స్వీకారం

న్యూఢిల్లీ, ఆగస్టు 31

ఉప రాష్ట్రపతిగా శ్రీ బి. డి. జెట్టి ప్రమాణస్వీకారం చేశారు.

రాష్ట్రపతి భవనంలోని దర్బార్ హాలులో రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్ నేడు ఉదయం శ్రీ జెట్టిచేత ప్రమాణ స్వీకారం చేయించారు.

దిగుమతి లైసెన్సుల కుంభకోణం

ప్రధాని సలహా

న్యూఢిల్లీ, ఆగస్టు 30

దిగుమతి లైసెన్సుల కుంభకోణం ఆరోపణలపై పార్లమెంటరీ కమిటీ విచారణ జరగాలని పత్రికా సమావేశంలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ తమ పార్టీ వారికి సలహా ఇచ్చినట్లు తెలియచేశారు.

విచారణను కోరుతూ 9 మంది సభ్యులు నోటీసులిచ్చారు. అందులో కొందరు విన్న ప్రధాని కలుసుకున్నారు. నేటి కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ కార్యదర్శి సమావేశంలో కూడా విచారణ విషయాన్ని శ్రీయుతులు గంగాదేవయోగ్‌సింగ్, హర్షదేవ్ మాలవ్యా, పట్‌పాల్‌కపూర్ ప్రస్తావించారు.

ప్రస్తుతం జరుగుతున్న సి. వి. ఐ. దర్యాప్తు మొత్తం వ్యవహారాన్ని త్వరలో తేల్చివేయవని, పార్లమెంటరీ కమిటీ విచారణ ద్వారా కొలాన్ని వర్గంచేయబడేనని ప్రధాని అభిప్రాయపడినట్లు తెలియవచ్చింది.

వ్యవసాయ కార్మికుల జీవన పరిస్థితుల మెరుగుదలకు చర్యలు

లోక్‌సభలో తీర్మానం ఆమోదం

న్యూఢిల్లీ, ఆగస్టు 30

దూడులేని వ్యవసాయ కార్మికులు, పేద రైతాంగం జీవన పరిస్థితులను మెరుగుపరచాలని కోరే అనధికార తీర్మానాన్ని నేడు లోక్‌సభ ఏకగ్రీవంగా ఆమోదించింది.

వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాలివ్వాలనీ, తగిన ఉపాధి అవకాశాలు కల్పించాలనీ, వసతులు వుట్టుపుడుకు సరఫరా చేయాలనీ, భూ సంస్కరణలను అమలు పరచాలనీ తీర్మానం కోరుతుంది.

తీర్మానంపై చర్చకు ప్రణాళిక శాఖ స్టేట్ మంత్రి శ్రీ మోహన్ ధారియా సమాధానమిస్తూ సవరించిన రూపంలో తీర్మానాన్ని పూర్తి బాధ్యతతో అంగీకరిస్తుందని తెల్పారు. వ్యవసాయరంగానికి సంబంధించి 1974-75 వార్షిక ప్రణాళికలో ఎకువంట కోత పరిండడం జరగదన్నారు.

గ్రామీణ ప్రజల జీవనపరిస్థితుల మెరుగుకు ప్రభుత్వం గతంలో చాలా స్వల్పంగా స్మృతమే చేసిందని విమర్శించారు శ్రీ ధారియా త్రోసిపుచ్చారు.

ఈతీర్మానాన్ని ప్రతిపాదించిన మార్క్సిస్టు పార్టీ సభ్యుడు శ్రీ గదాధరపాత్రో మాట్లాడుతూ పన్నిడి ధరపై నిర్మయ వస్తువులను వ్యవసాయ కార్మికులకు పరపరా చేయాలని కోరారు.

చర్చల్లో పాల్గొన్న అన్ని పక్షాల సభ్యులు మిగులు భూములను వ్యవసాయ కార్మికులకు పంచాలని, వివాహ వసతి కల్పించాలని కోరారు.

ఐ.రా.స. శాంతి దళాల కర్తవ్యం

ఐ.రా.స, ఆగస్టు 29

సైప్రస్‌లో ఐ.రా.స. శాంతి దళాల కర్తవ్యాలను తిరిగి నిర్వచించాలని కోరుతూ బ్రాన ప్రధాన కార్యదర్శి కర్ట్‌వాల్డ్‌హీమ్ భద్రతామండలికి నేడొక లేఖ రాశారు.

కాను ఇటీవల సైప్రస్‌లో జరిగిన సర్దుబాటువల్ల తర్వాతద్వారానే సైప్రస్ సమస్యను పరిష్కరించాలన్న భావం అన్నిచోట్ల వ్యక్తమవుతున్నట్లు తెలుసుకొన్నానని సైప్రస్ ద్వీపంలో పరిస్థితి ప్రసంతశాంతి భద్రతలకు ముప్పుగా తయారైందని ఆయన తన లేఖలో పేర్కొన్నారు.

సెప్టెంబరు 7న ప్రధాని మదాసురాక

మద్రాసు, ఆగస్టు 31

తమిళనాడులో రెండురోజులు పర్యటించడానికి ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి సెప్టెంబరు 7వ తేదీన మద్రాసుకు వస్తారు.

ప్రదర్శనలు

(1 వ పేజి తరువాయి)

చెందిన కార్మికులు, యువజన సంఘ కార్యకర్తలు దాదాపు 200 మంది పాల్గొన్నారు.

ప్రదర్శన అనంతరం మున్సిపల్ స్టేడియంలో జరిగిన సభకు తాలూకా కమ్యూనిస్టుసమితి సహాయ కార్యదర్శి శ్రీ కొల్లి రమణ అధ్యక్షత వహించారు.

సభలో జిల్లా కమ్యూనిస్టుసమితి సహాయ కార్యదర్శి శ్రీ కె. గోవిందరావు తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ఎం. ఆంజనేయులు, విద్యార్థి నాయకులు శ్రీ రామమూర్తి ప్రభృతులు ప్రసంగించారు.

సెప్టెంబర్ 2, 3, 4 తేదీలలో ప్రభుత్వ కార్యాలయాల ముందు జరిగే పికెటింగ్ కార్యక్రమంలో ప్రజలు విరివిగా పాల్గొనాలని వక్తలు విజ్ఞప్తి చేశారు.

ఘంటసాలలో

విశాఖజిల్లా యలమంచిలి తాలూకా యలమంచిలిలో ఈనెల 27 వ అధికరణం వ్యతిరేకంగా ప్రదర్శన జరిగింది. 30 మంది కార్యకర్తలు సైకిళ్ళపై బ్యాండుబాయిద్యములతో వర్షమువడుచున్నా లెక్కచేయకుండా కిలో బియ్యం 1.15 పైసలకు సప్లయి చేయాలని, అంబర్లు పేదలకు పంచాలని గ్రామగ్రామాన బోర్డులు వేయించి కార్డు వద్దతి పైన సప్లయి చేయాలని, రైతులకు ఎరువుల కార్డులు తక్షణం సప్లయి చేయాలని కొడిగొండ, పక్కపల్లి, అడ్డురోడ్డు, గోకుల పాడు, పెనుగొల్లు, దర్మవరము సుబన్న, పువుపోత్తవరము, రేళ్లపాలెం గ్రామాలలో ప్రచారం చేసుకుంటూ ప్రదర్శన యలమంచిలి చేరింది. అచట నుండి పూర్గింపుగా వెళ్ళి తహశీల్దారుకు మెమోరాండం సమర్పించి, తాలూకాలో పున్న పరిస్థితులను జిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీమతి నీరభద్రరావు, తాలూకా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి వల్లభ విశ్వనాథరావు, జిల్లాసమితి సభ్యులు శ్రీ జగ్గిరెడ్డి సరళిదేవమూర్తి వివరించగా తహశీల్దారు ప్రదర్శనాన్ని తగు తర్యలు తీసుకుంటానని ప్రదర్శకులు సద్దేశించి చెప్పారు. ఈరోగించుకు శ్రీయుతులు వెలగా శంకరం, నున్నసత్యనారాయణ, పూదాలత్తు వెంకటరమణ, పులింటి వెంకటేశ్వర్లు, మాదాల రమణ, పులింటి వెంకటేశ్వర్లు, వాయకర్తవం వహించారు.

మందమంది మృతి

యుగోస్లావియా రైలు ప్రమాదంలో

ప్రాంకఫర్టు, ఆగస్టు 31

యుగోస్లావియాలోని జాగ్రెబ్ రైల్వే స్టేషన్ వద్ద ఇంటర్సిటీ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రయాణీకులతో నిండి వున్నట్లు తెలిసింది. బోల్తాపడిన కారణంగా గాయపడ్డవారు 109 మంది తప్పిపోయారు. వారిలో 100 మందికి తీవ్రంగా గాయాలు తగిలాయి.

యుగోస్లావియా వార్తాసంస్థ యూపీఐ నేడు ఈ విషయాన్ని ప్రకటించింది.

దాబీ పాప్యులారిటీ కంటెస్టు

మొత్తం 84 గిఫ్ట్ వౌచర్లు

3	12	7	13
2	15	4	10
11	1	14	8
6	5	9	8

మొదటి బహుమతి : ఒక రాజ్ మహల్ (బాబి) స్కూటర్ 2 వ బహుమతి : ఒక అబోట్ టేబిల్ 3వ బహుమతి : (225) రు. 250/- ల విలువచేసే ఫ్రిజ్ 4 బాండ్ (పూర్తి వివరాలు క్రింద)

ధర రు. 2/- రెండు నుండి 11 (పదిహేను) వరకుగల అంకెలు ఒక అంకె ఒక సారి మాత్రమే ఉపయోగించి విలువగా. యీలాగా, అష్టంగా ఎటువంటి మొత్తం 38 (ముప్పదిఎనిమిది) వచ్చునట్లు పూర్తిపరుచుట.

ఎంట్రీ ఫీ లేదు — మీకు తప్పక బహుమతి గెలవండి !

మీ ఎంట్రీలు పాడా కాగితంమీద వంపుటకు ఆఖరితారీఖు 4, సైజులు పోస్టలు స్టాంపులు పంపండి. చివరి ముగింపు తేది 18.9.74. వరిజాలు : 20.9.74.

LITZ AGENCIES (VA)
Post Box No. 1267, DELHI -6.



పోరాట రూపాలు

లెనినిస్ట్ వైఖరిని అన్వయించడంలో పార్టీసాధించిన విజయాలు

కమ్యూనిస్టుపార్టీ తన కార్యక్రమాన్ని, విధానాన్ని అనుసరించేందుకూ, విప్లవకర ప్రజోద్యమాన్ని నిర్మించేందుకూ చేపట్టే కార్యకలాపాలలో పోరాట రూపాల ఎంపిక ముఖ్యమైన స్థానం ఆక్రమిస్తుంది.

ఏదేశంలోనైనా ఒకానొక ప్రత్యేకకాలంలో వున్న బాహ్యాత్మక నీయామక పరిస్థితులు అన్ని సరిగా అందనా వేసిన తర్వాతనే పోరాట రూపాలు విస్ఫోటనమవుతాయి. ఉద్యమం ఎదగలో వుంటున్నదానికి అనుగుణంగా వుండాలి. ఆ పోరాట రూపాలు ప్రజా విప్లవోద్యమాన్ని కాకుండా కమ్యూనిస్టుపార్టీని పైకి ఎదగనివ్వకుండా మూయడు తీసుకుపోయేవిగా వుండాలి ఆ పోరాట రూపాలు. అలా కానినాడు, ఆ పోరాట రూపాలు ఉద్యమం పెరగడానికి తోడ్పడడం మాట అటుంచి, దాన్ని విరోధిస్తాయి. ఒక్కొక్కమారు పరిస్థితి, అనుసరించవలసిన పోరాట రూపాలు ఉద్యమానికి అనుకూలమైనవైతే, ఉద్యమం — 1948 - 51 దశలో మనపార్టీయే తీవ్రంగా దెబ్బతిన్నట్లు. పెద్దగా దెబ్బతింటుంది.

ఈ సమస్యపై, ఎత్తుగడలను పంపాదించిన తన ప్రసిద్ధ గ్రంథం "వామపక్ష కమ్యూనిజం, ఒక బాలారిష్టం"లో, మన మహోపాధ్యాయుడు, మార్గదర్శి, ఉత్తేజకారి అయిన లెనిన్ యిలా అన్నారు:

ఎత్తుగడపై లెనిన్ సూత్రాలు

"ఏవైతే ఇంతులైన పార్టీలూ, వర్గ చైతన్యం గల అత్యంత పురోగామి వర్గాల అగ్రగామి దళాలూ ఊహించేదానికన్న చరిత్ర, ముఖ్యంగా విప్లవాల చరిత్ర విషయం వక్రీకరణదీ, గంభీరమైనదీ, బహుముఖమైనదీ, "జటిల" మైనదీను. దీనికి కారణం సులభంగానే ఊహించవచ్చు. ఎంత మంచి అగ్రగామి దళాలయినా, అత్యాలాటి ప్రజల వర్గ చైతన్యాన్ని, సంకల్ప శక్తినీ, ఆవేశాన్నీ, భావనాశక్తినీ మాత్రమే వ్యక్తంచేస్తాయి. కాని, మానవులిసర్వశక్తులూ విస్ఫుంభించి వెల్లువలై పారే. ప్రత్యేక సమయంలో అత్యంత తీక్షణమైన వర్గపోరాటాల ప్రేరేపణవల్ల కోటానుకోట్ల ప్రజల వర్గ చైతన్యంవల్లనే, సంకల్పశక్తివల్లనే, ఆవేశంవల్లనే, భావనాశక్తివల్లనే విప్లవాలు జరుగుతాయి. దీని నుండి ఆదరణీయాత్మ ప్రధానమైన రెండు విధ్వంసాలు చెయ్యవచ్చు. ఒకటి: విప్లవవర్గంతన కర్తవ్యాన్ని నెరవేర్చాలంటే, ఎట్టి మినహాయింపులూ లేకుండా, సామాజిక కార్యకలాపాల రూపాలను అన్నింటినీ పూర్తిగా ఆకళింపు చేసుకోవాలి. (రాజకీయాధికారం హస్తగతంచేసుకొన్నతరువాత, అంతకుముందు తానుపూర్తి చేయని కార్యక్రమాన్ని కొన్ని వందల్లో ఎంతో ప్రమాదానికిగురియై పూర్తి చేయవలసి వుంటుంది.) రెండవది: విప్లవ వర్గం అత్యంత త్వరితగతితో, అనూహ్యమైన పద్ధతిలో ఒక రూపంనుండి మరో రూపానికి పురోగమించేందుకు సిద్ధమై వుండాలి.

పోరాటపద్ధతి లన్నింట్లో ప్రవీణులం కావాలి

"శత్రువు చేతిలోవున్న, లేక, వుండడానికి వీలున్న ఆయుధాలను. యుద్ధవిన్యాహనపద్ధతులను. సాధ్యమైనంత ఉపయోగించడంలో శీఘ్ర పొందవలసినవైన్యం తెలివితక్కువగా వ్యవహరిస్తుందనీ, గొప్ప నేరం చేస్తుందనీ అందరూ అంగీకరిస్తారు. ఇది యుద్ధాలు కన్నా రాజకీయాలకు మరింత ఎక్కువగా అన్వయిస్తుంది. నిర్దిష్టమైన భావి పరిస్థితుల్లో ఏవిధమైన యుద్ధ పద్ధతులు అవులు జరగవలసి వుంటుందో, ఏవి లాభదాయకమో రాజకీయాలలో తోస్యం చెప్పడం మరింత కష్టం. ఇతర వర్గాల స్థితి గతుల్లో మన అదుపులో లేని మార్పులు సంభవించిన పరిణామం, మనం ఏ కార్యకలాపాల రూపాల్లో దుర్బలంగా వున్నామో అని ప్రాధాన్యత వహించినప్పుడు, ఆ యుద్ధ పద్ధతులన్నింటిలో మనం నిష్ణాతులమై వుంటే తప్ప ప్రమాదకరమైన, ఒక్కొక్కప్పుడు అచ్చిరాకమైన ఓటమి కలగవచ్చు. అలాకాక యుద్ధ పద్ధతులన్నింటినీ ఆకళింపు చేసుకొనివుంటే, శత్రువుకు అత్యంత ప్రమాదకరమైన ఆయుధాలను, శత్రువును బహిరంగంగా నిర్జీవంగల ఆయుధాలను ఉపయోగించడానికి పరిస్థితులు అనుమతించనప్పటికీ, మనం విజయం పొందడం తథ్యం. ఎందుకంటే అత్యంత ప్రముఖమైన, విప్లవకరమైన వర్గానికి మనం ప్రాణపద్యం వహిస్తున్నాం."

"పాత రూపాలను మాత్రమే గుర్తించడంద్వారా, పిడి సూత్రాలను వల్లించే మితవాదం పూర్తిగా దివాళాతీసింది. ఎందుకంటే వాటిలోని నూతన అంతరార్థాన్ని అది గమనించలేదు. ఇంక ఆ సూత్రాలు వల్లించే అతివాదం చేదరతుగా పట్టుదలతో విరాకడిస్తోంది. కాని అనేక రూపాల్లో మారిన అంతరార్థమొకటి చొచ్చుకుపోతూందనీ, కమ్యూనిస్టులమైన మనం వకలరూపాలను అకళింపు చేసుకోవాలనీ, అత్యంత శీఘ్రంగా ఒక రూపానికి బదులు మరొక రూపాన్ని చేబట్టాలనీ, మన వర్గంతోగాని మన కృషితోగాని నిమిత్తం లేకుండా జరిగే ప్రతి మార్పుకూ అనుగుణంగా మనం ఎత్తుగడలను మార్చుకోవాలనీ వీరుగ్రహించ లేకుండా వున్నాడు."

"విప్లవ పార్టీలు తమ కర్తవ్యాన్ని పూర్తి చేసుకోవాలి. అవి దాడి చేయడం ఎలాగో నేర్చుకుంటున్నాయి. దానితోబాటు ఎవిధంగా క్రమబద్ధంగా తిరోగమించాలి అనే విషయాన్ని కూడా నేర్చుకోవలసియుంది. ఏ విధంగా దాడిచెయ్యాలో, ఏ విధంగా తిరోగమించాలో రెండునీ సరిగా అభ్యసించివుంటే, విజయం అసాధ్యమని వాడు గ్రహించాడు. ఎంతో కష్టనష్టాలతో కూడుకున్న తన అనుభవాల ద్వారానే విప్లవవర్గం ఈ గుణపాఠాలను తనంత తాను అభ్యసిస్తుంది."

విప్లవపార్టీ-ముఖ్యంగా శ్రామికవర్గపార్టీ "ఎట్టి మినహాయింపులూలేకుండా సామాజిక కార్యకలాపాలను సంబంధించిన అన్ని రూపాలనూ, నలుముఖాలా అవగతం చేసుకోవాలి', పరిస్థితివిబట్టి "ఒక రూపం స్థానంలో మరో రూపాన్ని మిక్కిలి వేగంగా అనుసరించడానికి సంసిద్ధంగా వుండాలి", అలాగే "దాడి ఎలా చెయ్యాలో, సక్రమంగా ఎలా తిరోగమించాలో" నేర్చుకోవాలి.

చిలుక పలుకులా పలికితే చాలదు

లెనిన్ మహాశయుని ఈ పలుకులు, చిలుక పలుకుల్లా కేవలం పారాయణ చెయ్యాలిన పద అందాలనుకుంటే సరిపోదు. సత్యకి కార్యాచరణ క్రమంలోను, ప్రతి ద్యమ నిర్మాణక్రమంలోను వాటిని అన్వయించి నేర్చుకొన్నప్పుడే వాటి సమగ్రమైన అర్థాన్ని, విప్లవ పటిమనూ అర్థం చేసుకోగలుగుతాము.

లెనిన్ మహాశయుడు నిర్మించిన బోల్షివిక్ పార్టీ చరిత్రను పరిశీలించినట్లయితే, ఏ పరిస్థితులలోనైనా ఎత్తుగడలకు సంబంధించిన విప్లవ బోధనను ఎంతో నిపుణంగా అన్వయించిన అనేక సందర్భాలు మనకు కనిపిస్తాయి. అన్ని కమ్యూనిస్టు పార్టీలకూ అవి బోధపాఠాలు. వాటి నన్నింటినీ, ఇలా

చంద్ర రాజేశ్వరరావు

భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి

కింతవానికి యిది తాళుకాదు. ఈనాడు మన దేశంలో వున్న సంక్లిష్ట పరిస్థితికి ఆ సూత్రాలను ఎలా అన్వయించడమో పరిశీలిద్దాం.

తన 50 ఏళ్ళ సంక్లిష్ట చరిత్రలో, మన పార్టీ వివిధ కార్యాచరణ, పోరాట రూపాలను వాడి, విలువైన అనుభవాన్ని సంతరించుకుంది. మనకు చట్టబద్ధమైన కార్యకలాపాలు, రహస్య కార్యకలాపాలు అనుభవాలు రెండూ వున్నాయి. మన పార్టీ పుట్టిన నాటినుండి అనేక సన్నాయాలు రహస్య జీవితక్లేశాలను, తీవ్ర నిర్బంధకాండను అనుభవించి, కాకలు దీరింది.

మన పార్టీకి గల సాయుధ పోరాటానుభవం

కొన్ని రాష్ట్రాల్లో, చిన్న ఎత్తునేఅయినా, సాయుధ పోరాటం నిర్వహించిన అనుభవం కూడా మనకుంది. తెలుగాణాలో మహారాష్ట్ర, బ్రిటిష్ సామ్రాజ్యవాదులు ఇండియాలో వ్యవహరిస్తూ, బ్రిటిష్ వాళ్ళు తమ దత్తదేశాలకు పట్టుకొని భారతదేశాన్ని విడిచిపెట్టి వెళ్ళి పోవాల్సిన పరిస్థితి ఎదురైనప్పుడు, భారత యూనియన్‌లో చేరకుండా స్వతంత్రంగా వుండిపోవాలని కుట్ర చేస్తున్న రోజులవి. అత్యంత నిరంకుశంగా వ్యవహరిస్తున్న తెలంగాణాలో మహారాజులు వ్యతిరేకంగా 1946 లో మన పార్టీ వున్నప్రాంతాలలో సాయుధ పోరాటాన్ని నిర్వహించింది. ఆ సాయుధ పోరాటంలో మన కామ్రేడ్స్ 400 మంది అమరులు కోల్పోయాము.

చివరకా తంతెడను మహారాజా ప్రజా భీష్మం ముందు తలొంచాల్సి వచ్చింది.

1946 లోనే ఉరిస్సాలోని దెంకనాల్, తల్చేర్, పీలగిరిలో సాయుధ పోరాటాలు నడిపిన అనుభవం కూడా మనకుంది. ఆ మహారాజులు ప్రజాభీష్మానికి తలొగ్గి భారత యూనియన్‌లో విలీనం అయ్యేలాచేశాం.

1946 లో బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా జరిగిన భారత నౌకాదళ (ఆర్. ఐ. ఎన్.) విరోధిత తిరుగుబాటును సంబంధించిన అనుభవం మనకుంది. మన దేశంలో బ్రిటిష్ సైనికవాదం పూర్తయినే క్రమంలో పేలిన ఆ మహోజ్వలమైన తిరుగుబాటులో మన పార్టీ మిక్కిలి గణనీయమైన పాత్ర వహించింది.

చరిత్రాత్మక తెలంగాణా పోరాటం

1946 - 52 దశలో చరిత్రాత్మకమైన తెలంగాణా సాయుధ పోరాటానుభవం మన పార్టీకుంది. హైదరాబాదు నైజాం నవాబుయొక్క నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ప్రారంభమైన పోరాటమది. అతగాడు కూడా భారత యూనియన్‌లో చేరకుండా ఉండేందుకుగాను విరుకంటూ ప్రతిపాటించాడు. ఈ పోరాటంలో మన కార్యకర్తలు 4,000 మంది తమ ప్రాణాలు కోల్పోయారు.

1948-52 దశలో పంజాబ్‌లోని స్వదేశ సంస్థానాల్లోను, పూర్వపు పెప్సూ రాష్ట్రంలోను, త్రిపురలోను, అస్సాంలోను, పశ్చిమ బెంగాల్లోని కూచ్‌బిహార్‌లోను, మరికొన్ని చోటుల్లోను సాయుధ పోరాటం నడిపిన అనుభవం కూడా మనకుంది.

వీటికితోడు మనపార్టీ అనేక సుదీర్ఘ సమరశీల సమ్మె పోరాటాలను, తీవ్రమైన కార్మికవర్గ సమ్మెపోరాటాలను, జమీందార్లకు జాగీర్దార్లకు వ్యతిరేకంగా రైతులు, వ్యవసాయ కార్మికులు భూమికోసం జరిపినపోరాటాల అనుభవం కూడా మనకుంది. విద్యార్థులు, ఉపాధ్యాయులు, మధ్య తరగతి ఉద్యోగులు మొదలైన వాళ్ళు జరిపిన పోరాటాల అనుభవం కూడా మనకుంది.

1952-1973 మధ్య సుదీర్ఘ కాలంలో, 1952 లో ఏకోజన ఓటింగు పద్ధతిలో మొట్ట మొదటి సాధారణ ఎన్నికలు జరిపినప్పటి నుండి, మనపార్టీ, బూర్జువా ప్రజాస్వామ్య సంస్థలను, శాసనసభలను జరిగిన ఎన్నికల్లో పెద్ద ఎత్తున పాల్గొంది. కేరళ, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో ఏర్పడిన ఐక్యసంఘటన ప్రభుత్వాల్లో మనం పాల్గొనడమే కాకుండా, 1957-59 లో కేరళలో ప్రభుత్వాన్ని కూడా నిర్వహించాం.

ఈ దశలో బూర్జువా ప్రజాస్వామ్య సంస్థలకు సంబంధించిన మిక్కిలి విలువైన అనుభవాన్ని సంపాదించుకున్నాం. మొత్తంమీద మన పార్టీ, తన కర్తవ్యాలను ప్రజాసమీపంగా నిర్వర్తించి, శాసనసభల్లో తమ ప్రయోజనాలను గట్టిగా కాపాడే శక్తిగా ప్రజాదీపకపు గుర్తింపును సంపాదించుకుంది.

ఈ దశలో, గమనార్హమైన మరో ముఖ్యాంశ మేమిటంటే, అనేక ప్రాంతాల్లో, శాసనసభల ఎన్నికలు శాంతియుతంగా నిర్వహించబడడాలక పోవడం. అభివృద్ధి విరోధక శక్తులు మూరణాయుధాలతో పూనుకోవడమే యిందుకు కారణం. కాగా, అటువంటి ప్రాంతాల్లో, యితర ప్రగతిశీల శక్తులతో చేతులు కలిపి, మనపార్టీ. అటువంటి దౌర్జన్యకాండను వ్యతిరేకంగా సమరశీలమైన రక్షణ కార్యకలాపాలు చేపట్టాల్సి వచ్చేది. బాలట్ పద్ధతినుకూడా రక్షించాల్సిన పరిస్థితికి మనం చేరుకున్నాం.

గణనీయమైన యీ విజయాలను సాధించినమాట నిజమే అయినప్పటికీ, బూర్జువా పార్లమెంటరీ రోజీ ప్రభావం, ఎదోక విధంగా మనపార్టీ పైన కూడా పడిందని మనం అంగీకరించాల్సి వుంది 1971 లో జరిగిన కొచ్చిన్ పార్టీ మహాసభ తన నిర్మాణ నివేదికలో పేర్కొనబడినట్లు,

పార్టీ కార్యక్రమానికి సంస్కరణవాద భాష్యం

"మన పార్టీ కార్యక్రమానికి సంస్కరణవాద భాష్యం చెప్పడం కూడా ప్రారంభమైంది. శాంతియుత పంథా అనకాలానికి సంబంధించిన అనగాహనలో తప్పుడు, సంస్కరణవాద ధోరణి వ్యక్తమైంది. పార్టీ కార్యక్రమంలో యిలా వుంది. "భారత కమ్యూనిస్టుపార్టీ, జాతీయ ప్రజాస్వామ్య స్థాపనను, శాంతియుత పద్ధతుల ద్వారా పోషణీయం స్థాపనా అక్కడ్యంగా పురోగమించడానికి సన్నద్ధతుకల్పనల, పాపనకు కృషి చేస్తుంది. "పాలించవచ్చునను, లేదా తప్పక బాధిస్తామని' కాకుండా 'పాలనకు కృషి చేస్తుందని' మాత్రమే పార్టీ కార్యక్రమం స్పష్టంగా చెప్పినా, కొంతమంది కామ్రేడ్సు దీన్ని తప్పుగా అవగాహన చేసుకున్నారు. శాంతియుత పంథా అనకాలం అభివృద్ధిచెందుతూ భావించారు. అంతేగాక, ఈ పంథా వాళ్ల మెదళ్ళ పంథాను సమానమైనట్లుగా సంస్కరణవాద పద్ధతిలో తప్పుగా కూడా భాష్యం చెప్పుకుపోయింది.

పార్టీ కార్యక్రమం, రెండు అంశాలను ప్రత్యేకించి నొక్కి చెప్పింది:

"కార్మికవర్గానికి, శ్రమజీవులందరికీ సంబంధించిన ఎన్నవళ్ళ సమీకరణ, ఏకీకరణలకూ, ప్రజల ఎన్నవళ్ళ వికాసాభివృద్ధికి విస్తృతత్వం చేయడానికి ఎన్నవళ్ళ విజయానికి అవసరమైన స్థిరమైన పార్టీ మొదలు సంఘాల నిర్మాణ విధేయతలో పేర్కొనబడినట్లు,

పార్టీ కార్యక్రమానికి సంస్కరణవాద భాష్యం

"మన పార్టీ కార్యక్రమానికి సంస్కరణవాద భాష్యం చెప్పడం కూడా ప్రారంభమైంది. శాంతియుత పంథా అనకాలానికి సంబంధించిన అనగాహనలో తప్పుడు, సంస్కరణవాద ధోరణి వ్యక్తమైంది. పార్టీ కార్యక్రమంలో యిలా వుంది. "భారత కమ్యూనిస్టుపార్టీ, జాతీయ ప్రజాస్వామ్య స్థాపనను, శాంతియుత పద్ధతుల ద్వారా పోషణీయం స్థాపనా అక్కడ్యంగా పురోగమించడానికి సన్నద్ధతుకల్పనల, పాపనకు కృషి చేస్తుంది. "పాలించవచ్చునను, లేదా తప్పక బాధిస్తామని' కాకుండా 'పాలనకు కృషి చేస్తుందని' మాత్రమే పార్టీ కార్యక్రమం స్పష్టంగా చెప్పినా, కొంతమంది కామ్రేడ్సు దీన్ని తప్పుగా అవగాహన చేసుకున్నారు. శాంతియుత పంథా అనకాలం అభివృద్ధిచెందుతూ భావించారు. అంతేగాక, ఈ పంథా వాళ్ల మెదళ్ళ పంథాను సమానమైనట్లుగా సంస్కరణవాద పద్ధతిలో తప్పుగా కూడా భాష్యం చెప్పుకుపోయింది.

పార్టీ కార్యక్రమం, రెండు అంశాలను ప్రత్యేకించి నొక్కి చెప్పింది:

"కార్మికవర్గానికి, శ్రమజీవులందరికీ సంబంధించిన ఎన్నవళ్ళ సమీకరణ, ఏకీకరణలకూ, ప్రజల ఎన్నవళ్ళ వికాసాభివృద్ధికి విస్తృతత్వం చేయడానికి ఎన్నవళ్ళ విజయానికి అవసరమైన స్థిరమైన పార్టీ మొదలు సంఘాల నిర్మాణ విధేయతలో పేర్కొనబడినట్లు,

పార్టీ రూపొందించిన నూతన పోరాట రూపాలు

1954-1973 మధ్యగల ఈ సుదీర్ఘ కాలంలో, కార్యాచరణ రూపాలను. పోరాట రూపాలను సంబంధించిన గణనీయమైన ఒక అంశంలోనటువలె, మన పార్టీ విజయం పొందించింది. మొదటి నిషయాలు, మన జాతీయోద్యమంలో రూపొందించబడిన పాంప్రదాయక పోరాట రూపాలను, అంటే, నిరాహార దీక్షలను, దర్నాలను, సత్యాగ్రహాలను సమరశీల కార్మికవర్గ సమ్మెలు, పోరాటాల రూపాలతో మన స్వయం చెయ్యడంలో మనం విజయం సాధించాము.

బంద్

1965 - 67 దశలో "బంద్" పోరాటాన్ని రూపొందించిన ఘనత మన పార్టీదే. ఈ పోరాటరూపంలో జాతీయ సంప్రదాయ నిర్దిష్టమైన "హర్తాల్" కార్మికుల సాధారణ సమ్మెతో సమ్మిళితం చెయ్యబడింది. భారత దేశంలో మొట్టమొదటి విజయవంతమైన బంద్, మన పార్టీ చైర్మన్ శ్రీ యస్. ఎ. డాంగే బాయికట్టాన్ బొంబాయిలో జరిగింది. అప్పటినుండి, ఎన్నో రాష్ట్రాల్లో రాష్ట్రవ్యాపితమైన బంద్‌లు జరిగాయి. వామపక్ష ప్రజాతంత్ర వినాదాలను, రాజకీయాలను వదిలిపెట్టడం ముందుకు తీసుకెళ్ళడంలో యీ బంద్‌లు విశేషమైన పాత్రను వహించాయి. మన దేశంలో బంద్ అన్నదీనాడు ముఖ్యమైన ఒక ప్రజా కార్యాచరణ రూపంగా తయారైంది. మితవాద అభివృద్ధి విరోధక వార్తలు సైతం, దాన్ని తమ స్వప్రయోజనాల కోసం ప్రయత్నిస్తున్నాయి.

మహా యాత్ర

